## 60

### భాగం 1 (14:1-15:13):

# "ఒకనికొకడు తీర్పు తీర్చకయుందము"

## (14:5-13ఎ)

"క్రైస్తవులు భిన్నాభిప్రాయములు కలిగియున్నప్పుడు" అనే పాఠంతో రోమా 14లోని తొలి భాగాన్ని ఆరంభించాం. తరువాత సగం ఈ హెచ్చరికతో ఆరంభమౌతుంది: "కాగా మనమికమీదట ఒకనికొకడు తీర్పు తీర్చకుందము" (13ఎ వచనం). "కాగా" అంటే పౌలు 1నుండి 12 వచనాలలో చెప్పినదానిని ఆధారం చేసికొని, ఈ తీర్మానానికి రావాలని సూచిస్తుంది: క్రైస్తవులుగా, మనమికమీదట ఒకనికొకడు తీర్పు తీర్చకుందము.

రోమా 14లో తీర్పు తీర్చడాన్ని గూర్చి పౌలు చెప్పింది చాలా ఉంది. "తీర్పు తీర్చు" అనే గ్రీకు క్రియా వాచకానికి *krino* రూపాలు ఈ అధ్యాయంలో 9 సార్లు కన్పిస్తాయి. గతంలో గుర్తించినట్టే, నేడు తీర్పు తీర్చు క్రియా వాచాకాన్ని వాడినట్టే – ముందుగా మనం గుర్తించినట్టే, *krino* అనేది వ్యతిరేకమైనట్టిగా గాని, అనుకూలమైనట్టిగా గాని ఉపయోగించవచ్చు. అధ్యాయం 14లో *krino* ప్రాథమికంగా వ్యతిరేక అర్థంతో వాడ బడింది మరియు సాధారణంగా "తీర్పు తీర్చు" అనే తర్జుమా చేయబడింది (3, 4, 10, 13ఎ వచనాలు). ఈ అధ్యాయం చివరిలో, "దోషియని" తీర్పునొందును అని తర్జుమా చేయబడింది (22, 23 వచనాలు).[1]

తీర్పు తీర్చకుడి అనే పౌలు మాటలకు యితరులు ఉపదేశించేదానిని ప్రశ్నించ కూడదనే అర్థంగా కొందరు తీసికొంటారు. ప్రతి ఆలోచనను సహించుతుండాలని వారి భావన. "ఒకనినొకడు *చేర్చుకొనుడి*" అని 15:7లో అన్న పౌలే (నొక్కి చెప్పింది నాది) "*వారినుండి తొలిగిపోవుడి*" అని – "భేదములు ఆటంకములు కలుగజేయువారిని గూర్చి తెలిపాడు" 16:17 (నొక్కి చెప్పింది నాది). కొందరు సహోదరులను "చేర్చుకొమ్మన్నినీ" మరి కొందరినుండి "తొలిగిపొమ్మన్నీని" పౌలు చెప్పాడు. ఈ వ్యత్యాసమెందుకు? వేరు అభిప్రాయములు కలిగినవారిని మనం చేర్చుకోవాలి, కాని విభజనను వృద్ధిచేసే వేరు అభిప్రాయం కలిగినవారిని నిరాకరించాలి. బిగిసిన త్రాడుపైన మనం నడుస్తున్నాం; వేరు అభిప్రాయం కలిగియున్నవారికి తీర్పు తీర్చడంవలన కుడివైపుకు పడకుండ చూచుకొందాం; అదే సమయంలో, దోషాన్ని సహించుతూ ఎడమవైపుకు పడకుండ

ప్రయాసపడదాం.

రోమా 14:1-15:13వరకు అభిప్రాయాలతో[2] సంబంధం కలిగియున్నట్టు మరోసారి నొక్కి చెప్పనివ్వండి. ఈ విషయాలకు సంబంధించి, "కాగా మనమికమీదట ఒకనికొకడు తీర్పుతీర్చకుందము" అని పౌలు చెప్పాడు. మన ప్రస్తుతపు మూల వాక్యంలో, మనం ఒకనికొకడు తీర్పు తీర్చకుండడానికి కనీసం 4 కారణాలను అతడిచ్చాడు.

## మనమందరం దేవుని మహిమపరచువారం గనుక (14:5, 6)

**భేదాభిప్రాయ స్థానం (5ఎ వచనం)**

వచనాలు 2, 3ల్లో మాంసం తినడం, తినకుండడం అనే విషయాన్ని పౌలు పరిచయం చేశాడు. వేర్వేరు అభిప్రాయాల రెండవ ఉదాహరణను వచనం 5లో అతడు సూచించాడు. "ఒకడు ఒక దినముకంటె మరియొక దినము మంచి దినమని యెంచు చున్నాడు; మరియొకడు ప్రతి దినమును సమానముగా ఎంచుచున్నాడు" (5ఎ వచనం). "ఒక దినముకంటె మరియొక దినము" మంచిదని యెంచేవారు యూదులలోనుండి వచ్చిన క్రైస్తవులుగా భావించబడ్డారు. ఎందుకంటె గతంలో వారు సబ్బాతు దినాన్ని మరి యితర దినాలను పరిశుద్ధంగా ఆచరిస్తూ ఉండేవారు. అన్యజనులకు సహితము ప్రత్యేక దినాలుండేయి. వివరణ వర్తింపులకు సహాయకరంగా, యూదుల్లోనుండి క్రైస్తవులైనవారు మరియు సబ్బాతు అనేవి ఏక పక్షంగా ఉదహరిస్తున్నాను, కాని పౌలు ఎవరిని మనస్సులో ఉంచుకున్నాడో (యూదులనో లేక అన్యజనులనో) నిశ్చయంగా చెప్పలేం.

సబ్బాతు దినాన్ని నీ జీవితమంతా ఆచరించినట్టు ఊహించు. ఏడవ దినానికి సంబంధించి యూదుల ధర్మశాస్త్రం యొక్క పారంపర్యాన్ని అనుసరించి చేయవలసినవి చేయకూడనివి మనస్సాక్షి పూర్వకంగా ఆచరించావనుకుందాం. అటు తరువాత నీవు క్రైస్తవుడవయ్యావ్. వారంలో ప్రతి మొదటి దినాన తోటి క్రైస్తవులతో కూడ యిప్పుడు నీవు ఆరాధన చేస్తున్నా, దశాబ్దాల సబ్బాతు దినాచారాన్ని వెంటనే తొలిగించడం కష్టం కాదా? ఏడవ దినాన నీవు మేల్కొన్నప్పుడు ఎలా ఫీలౌతావు? అది "మరొక దినంలాంటి దేనని" అనుకుంటావా? యూదులలోనుండి క్రైస్తవుడైనవాడు "ఒక దినం కంటె మరొక దినం" ఎక్కువ ప్రాముఖ్యంగా ఎంచుతాడో చూడడం సులభమౌతుంది.

ఇతరులు "ప్రతి దినం ఒకే విధంగా" ఆలోచిస్తారు. పాత నిబంధన ఆచారములు అలవాట్లు రద్దు చేయబడి, "సిలువకు మేకులతో కొట్టబడినట్టు" వారు అర్థం చేసికొంటారు (ఎఫెసీయులకు 2:15; కొలొస్సయులకు 2:14). సబ్బాతు దినాన్ని ఆచరించనందుకు ఎవడును తీర్పు తీర్చబడకూడదు (కొలొస్సయులకు 2:16).

రోమా 14లో ఒక స్థితి "బలహీనమైనట్టు" తక్కినది "బలమైనట్టును" పౌలు వాటిమీద కాగితాలు అంటించలేదు, అయితే గలతీయులకు 4:9-11లో దినాలను ఆచరిస్తున్నందుకు అతడు కొందరిని చీవాట్లు పెట్టాడు. అందువలన, ఈ ప్రశ్నమీద,

దినాలను ఆచరించేవాడు "బలహీనుడైన" సహోదరుడనియు, ఆచరించనివాడు "బలవంతుడైన" సహోదరుడనియు మనం ఊహించవచ్చు.

దినాలను ఆచరించే విషయంలో గలతీయలోని క్రైస్తవులకు వ్యతిరేకంగా పౌలు ఎందుకు అంత గట్టిగా మందలించాడు, రోములో దినాలను ఆచరించేవారిని ఎందుకు చేర్చుకోమన్నాడో కొందరు ఆశ్చర్యాన్ని వ్యక్తపరచారు. (యూదుల పరిశుద్ధ దినాలతో చేర్చి) మోషే ధర్మశాస్త్రాన్ని ఆచరించడం రక్షణకు ముందు అవసరమని గలతీయలో బోధింపబడ్డారు. రోములోనైతే దినాలను ఆచరించడం వ్యక్తిగత విశ్వాసమే గాని, యితరుల మీద ఆ ఆచరణలను రుద్దాలనే ప్రయత్నం కాదు.

ఈ విషయంలో "బలవంతుడైన" సహోదరుని స్థితిని గూర్చి ఒకటి రెండు మాటలు చెప్పవలసియుంటుంది. "ప్రతి దినమును సమానముగా ఎంచుచున్నాడు" అని NASB అంటుంది. ప్రతి దినము సాధారణమైనట్టుగా భావింపబడుతుంది, మరియు ఏ దినమును ప్రత్యేకమైనదిగా తలంచబడదు. "Alike" ఒకే విధంగా అనే మాటను తొలిగించితే (అది తర్జుమాదారుల ద్వారా చేర్చబడింది) మన గ్రహింపు సరిగా ఉండి యుండవచ్చు. "ప్రతి దినమును ఎంచుచున్నాడు" అనేది మిగిలిపోతుంది. "ఎంచుట" అనేది *krino* నుండి వచ్చింది. అది ఈ సందర్భంలో, "అంగీకరించు, గౌరవించు" అని అర్థమిస్తుంది.[3] "అనుదినము పవిత్ర దినముగా ఎంచడమనేది" రోమా 14:5 యొక్క భావమైయుంది.[4]

"కాని, వారంలో మొదటి దినము క్రైస్తవులకు పరిశుద్ధ దినమని నేను తలంచాను" అని ఒకడు అనవచ్చు. ఆరాధించడానికి వారంలో మొదటి దినాన్ని దేవుడు ప్రత్యేకపరచినది నిజమే[5]; ఆ దినాన మనం "రొట్టె విరచడానికి" కూడతాం (అపొస్తలుల కార్యములు 20:7) ప్రభురాత్రి భోజనంలో అప్పుడు మనం పాలుపొందుతాం.[6] వారంలో తొలి దినం మాత్రమే పవిత్రమైనట్టు మనం భావించకూడదు. ప్రభువుకొరకు ప్రతి దినము ప్రత్యేకపరచవలసి యుంటుంది. సోమవారంనుండి శనివారంవరకు మనకు "పరిశుద్ధ దినములై" ఉండకపోయినట్టయితే, ఆదివారము ఆలాటిదైయుండకపోవచ్చు.

**వ్యక్తిగతమైన ఒప్పుదల (నమ్మిక) (5బి వచనం)**

వ్యక్తిగత అభిప్రాయాలకు సంబంధించి యిది మనలను ఒక ప్రాముఖ్యమైన ప్రతిపాదనకు తెస్తుంది: "ప్రతివాడు తనమట్టుకు తానే తన మనస్సులో రూఢిపరచు కొనవలెను" (5బి వచనం). "రూఢిపరచుకొనవలెను" అనేది ఒక మిశ్రమ గ్రీకు పదం *plerophoreo* నుండి వచ్చింది, "పూర్ణమైన కొలతలో" అని దాని అర్థం (*pleros* ["పూర్తిగా"] + *phero* ["మోసికొనిపోవు"]).[7] రోమా 4:21లో ఈ పదం "రూఢిగా విశ్వసించు" అని తర్జుమా చేయబడింది. 14:5లో KJV "fully persuaded" అని ఉంది. NIrV యిలా అంటుంది, "తన సొంత మనస్సులో తాను సంపూర్ణ నిశ్చయతగలవాడైయుండాలి."

ఫలాని విషయం అభిప్రాయ వలయానికి సంబంధించినట్టు సాధారణంగా అంగీ-కరింపబడినట్టయితే, దాన్ని గూర్చి పట్టించుకోవలసిన అవసరముండదని కొందరు ఊహిస్తారు. ఇది వాస్తవం కాదని పౌలు సూచిస్తున్నాడు. ఏ విషయాన్ని గూర్చియైనా,

మనం ఆలోచించాలి, పఠించాలి, ప్రార్థించాలి, మన సొంత నిశ్చయాలు చేసికోవాలి. ఆ విషయంలో మనపట్ల దేవుని చిత్తమేమైయుందో మనం "పూర్ణంగా ఒప్పింపబడాలి." అది అభిప్రాయ వలయానికి సంబంధించినదైయుంటే, మన తీర్మానాలు యితరులపై బంధించనవసరం లేదు; ప్రభువు ఘనతకొరకు సమర్పింపబడిన జీవితానికి వ్యక్తిగతమైన ఒప్పుదలలు ప్రాముఖ్యమైయుంటాయి.

ముందు పాఠంలో, క్రైస్తవుడు పోలీసుగానో, సైనికుడుగానో పని చేయాలా లేదా అనే విషయాన్ని లేవనెత్తాం. అనేక ప్రాంతాలలో యిది అభిప్రాయ వలయములలో ఉంచబడింది,[8] అంటే విషయం ప్రాముఖ్యం కాదని గాని లేక ఈ విషయంలో నీవు ఏమి నమ్ముతున్నా ఫరవాలేదని గాని దాని అర్థం కాదు. నీవు ఉన్న స్థలంలో ఏలాటి అభిప్రాయమున్నా ప్రశ్నించకుండ అంగీకరించకు. అయితే, దీనికి సంబంధించినవిగా క్రొత్త నిబంధనలో నీవు తలంచే లేఖన భాగాలన్నీ పఠించు. నీ మనస్సులో "ఒప్పింప బడేవరకు" పఠించు, ప్రార్థించు. అప్పుడు నీ సొంత ఒప్పుదలకు నమ్మకంగా ఉండు.

**భక్తిగల ఉద్దేశం (6 వచనం)**

అదే సమయంలో, ఈ విషయంలో గాని, లేక అభిప్రాయ వలయానికి సంబంధించిన విషయంలో గాని మనస్సాక్షికి సమ్మతిగా నీతో ఏకీభవించినవారికి తీర్పు తీర్చకు, నేరస్థునిగా ఎంచకు. ఎందుకు? మనం సహోదరునికి తీర్పు తీర్చకూడ దంటూ మన మూల వాక్యంలోని వచనం 6 మొదటి కారణాన్ని యిస్తుంది: ఎందుకంటె మనమిద్దరం ప్రభువును ఘనపరచడం కొరకే ప్రయాసపడుతున్నాం. పౌలు యిలా అంటున్నాడు, "దినమును లక్ష్యపెట్టువాడు ప్రభువు కోసమే లక్ష్యపెట్టుచున్నాడు" (6ఎ వచనం). అంటే, అతడు తన స్వప్రయోజనం కొరకు కాదు ప్రభువు కొరకే దానిని జరిగిస్తున్నాడు. "ప్రభువు ఘనత కొరకే" అతడలా చేస్తున్నాడని JB అంటుంది. దినాన్ని లక్ష్యపెట్టేవానికి భక్తిగల ఉద్దేశం తన మనస్సులో ఉంది. అన్ని వేళలా అది నిజం కాకపోవచ్చు, కాని ప్రేమ ఎల్లవేళలా శ్రేష్ఠమైనదాన్ని ఊహిస్తుంది.[9]

దినములు ఆచరించనివానిని గ్రీకు మూల వాక్యం ప్రస్తావించలేదు. దానికి బదులు, పౌలు మాంసం తినడం, తినకుండడం అనే తన ప్రాథమిక ఉదాహరణకు జరిగాడు. దినములు లక్ష్యపెట్టనివాడు "ప్రభువు కొరకే" లక్ష్యపెట్టడం లేదనేది ఆ సందర్భాన్ని బట్టి మనం గ్రహించవచ్చు.[10]

వచనం 6 యొక్క తరువాత భాగంలో, ఈ అధ్యాయపు ఆరంభంలో పరిచయం చేసిన ఉదాహరణకు పౌలు తిరిగి వచ్చాడు. ఈ చర్చలోని మిగిలిన భాగానికి ఈ ఉదాహరణను అతడు ఉపయోగించసాగాడు (15, 17, 20, 21, 23 వచనాలను చూడు): "[మాంసము] తినువాడు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాడు గనుక ప్రభువు కోసమే [గౌరవార్థమే] తినుచున్నాడు; [మాంసము] తిననివాడు[11] ప్రభువు కోసము తినుట మాని, దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాడు" (6బి వచనం). అంటే, ఒక సహోదరుడు రాత్రి భోజనం కొరకు మాంసము బంగాళా దుంపలు తింటే, మరో సహోదరుడు రొట్టె, బీన్స్[12] తిన్నాడు; అయితే యిద్దరు సహోదరులు

తమ భోజనం నిమిత్తం దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించారు. ఇద్దరు దేవుని మహిమపరచుతున్నారు, వారిద్దరును దేవుని ఘనపరచడానికి కృషి చేస్తున్నారు. అలాటప్పుడు, వారిద్దరు ఒకరినొకరు ఎందుకు తీర్పు తీర్చుకోవాలి?

వచనం 6లోని కీలకమైన పదం "ప్రభువు." ఈ వచనంలో ఆ పదం మూడుసార్లు కన్పిస్తుంది. మన దృష్టి ప్రభువుపై నిలుపవలసియుంది. ఆయన్ను మహిమపరచడం, ఘనపరచడం, ఆయనను ఆనందింపజేయడమనేవి మనం ఏమి తింటున్నాం, తినడం లేదు అనేదానికంటే ఎంతో ఎక్కువ ప్రాముఖ్యమైనది.

## మనమందరం ప్రభువునకు చెందినవారం గనుక (14:7-9)

**క్రైస్తవులందరు ప్రభువునకు చెందినవారే (7-9 వచనాలు)**

మరొక క్రైస్తవునికి ఎందుకు తీర్పు తీర్చకూడదో రెండవ కారణం 7నుండి 9 వచనాలవరకు యివ్వబడింది. మనమొకనికొకడు తీర్పు తీర్చకూడదు ఎందుకంటే మనమందరం ప్రభువునకు చెందినవారమైయున్నాం.

వచనం 7 అనేకులకు ఎరుకైనదే: "మనలో ఎవడును తనకోసమే బ్రతుకడు, ఎవడును తన కోసమే చనిపోడు." "మనలో ఏ ఒక్కడు తనకోసమే బ్రతుకడు, మరియు ఏ ఒక్కడు తనకోసమే చనిపోడు" KJV లో ఉంది. KJV లోని ప్రయోగం – మానవ జాతిలోనుండి మనలను మనం వేరు చేసికోలేమని ఉపదేశించడానికి తరచుగా ఉపయోగింపబడుతుంది. మంచికే గాని, చెడుకే గాని – మనం ఒకనిపై ఒకరం ప్రభావం కలిగియుంటాం.[13] అది నిజమైన ప్రతిపాదనయే. కాని పౌలు తెలియజేయడానికి ఉద్దేశించిన ప్రాథమిక విషయం అది కాకపోవచ్చు. "జీవితంలో గాని, మరణంలో గాని మనం ఏమి చేస్తున్నామో, ఏమైయున్నామో దేవుని యెదుటనే కాకుండ తప్పించుకోలేం."[14]

వచనం 7 వైపు మరోసారి చూచి, అది వచనం 8తో ఎలా ముడివేయబడిందో గమనించు:[15] "మనలో ఎవడును తనకోసమే బ్రదుకడు,[16] ఎవడును తన కోసమే చనిపోడు; మనము బ్రదికినను ప్రభువు కోసమే బ్రదుకుచున్నాము; చనిపోయినను ప్రభువు కోసమే చనిపోవుచున్నాము" (7, 8 వచనాలు). వచనం 7ను AB యిలా పెంచుతుంది: "[ప్రభువు కొరకే గాని] ఎవడును తన కోసమే బ్రదుకడు [ప్రభువు కొరకే గాని] ఎవడును తన కోసమే చనిపోడు." "మనలో" అంటే "క్రైస్తవులలో" అని అర్థం. వచనం 7 మరియు వచనం 8లో క్రైస్తవుడు యికనేమాత్రం తన సొంతం కాడు; కాని అతడు "ప్రభువువాడైయున్నాడు" అనేది పౌలు పాయింటైయుంది.

బ్రదుకుట, చచ్చుట అని పౌలు సూచించడంలో వ్యక్తి యొక్క ఉనికి యావత్తును చుట్టి రావడానికి ఉద్దేశింపబడినట్టుంది. J. B. Phillips వచనం 8ని యిలా వ్రాశాడు: "జీవితం యొక్క ప్రతి మలుపు దేవునితో లింకు చేయబడియుంది. మనం చనిపోయినప్పుడు ఆయన ఎదుటికి ముఖాముఖిగా వస్తాం. బ్రదుకులో గాని, చావులో గాని మనం దేవుని చేతిలో ఉన్నాం."

పౌలు యొక్క చావు బ్రదుకుల పోలిక వచనం 9లోనికి కొనిపోబడింది: "తాను మృతులకును సజీవులకును ప్రభువైయుండుటకు ఇందు నిమిత్తమే గదా క్రీస్తు చనిపోయి మరల బ్రదికెను." "అందువలననే, జీవితం మరణమనే సంపూర్ణ సంచారము ఈ దిశనుండి ఆ దిశవరకు ఆయన యజమానుడైయుండునట్లు యేసు జీవించి చనిపోయి మరల జీవించారు ..." అని MSG అంది.

### గనుక మనం తీర్పు తీర్చకూడదు

ప్రభువు మీద కొనసాగుతూ నొక్కి చెప్పబడడాన్ని గమనించావా? 7నుండి 9 వచనాలవరకు "ప్రభువు" అనే పదం నాలుగుసార్లు కన్పిస్తుంది. ఈ వచనాలనుండి అనేక వర్తింపులు చేయవచ్చు. మనం ప్రభువునకు చెందినవారమైనందున, మనలను సంతోషపరచుకొనడానికి గాక మనం జీవించినను, చనిపోయినను మన ఆలోచనలు ఆయనపైననే కేంద్రీకరింపబడవలసియుంది (ఫిలిప్పీయులకు 1:21–23 చూడు). మనం ఒకరినొకరం ఎందుకు తీర్పు తీర్చుకో కూడదో అనేదానిమీదనే పౌలు దృష్టి కేంద్రీకరించబడింది. JB 7, 8, 9 వచనాలను ఏకంగా ముడివేసి: "*అందువలననే* మనం ఒక సహోదరుని మీద ఎందుకు తీర్పు తీర్చకూడదో అతడు చెప్పి చివాట్లు పెట్టుతున్నాడు" (10ఎ వచనం; నొక్కి చెప్పింది నాది).

క్రైస్తవుడు ప్రభువుకు చెందినవాడు అనే వాస్తవం ఈలాటి ప్రశ్నలను ప్రేరేపిస్తున్నాయి: "ఒక సహోదరుని ప్రభువు తన సొంతవానిగా చేర్చుకొంటున్నందున, మనం వానిని ఎందుకు తీర్పు తీర్చాలి?"; "అతనిని మనం ఎందుకు చేర్చుకోకూడదు?" "మరొకని సేవకునికి తీర్పుతీర్చుటకు నీవెవడవు? అతడు నిలిచినా, పడిపోయినా తన సొంత యజమాని యిష్టమైయుంది." అయితే, ఆ రూప చిత్రం కొద్దిగా మారినట్టుంది. ఇక్కడ ఒక యజమానుని సేవకుడు యికనేమాత్రం విమర్శించబడడం లేదు. అయితే, యజమాని యింటిలో ఒక సేవకుడు తన తోటి దాసునికి తీర్పు తీర్చుతున్నాడు. ఎంతటి సిగ్గుమాలిన తనమది!

## మనమందరం సహోదరులం గనుక (14:10ఎ)

### మనం ఒక కుటుంబమైయున్నాం

తరువాత మూడు వచనాలు (10నుండి 12వరకు) ఒక యూనిట్ అయ్యుండి ఒక ప్రధానమైన ఆలోచనతో ఉన్నాయి; వచనం 10 యొక్క తొలి భాగం ఆ తలంపులోనికి నడిపిస్తుంది. అయినా, పౌలు ఒక పదాన్ని ఎంత ప్రధానంగా వాడాడో దాన్ని వేరుగా ఆలోచించాలని కోరుతున్నాను: "సహోదరుడు." మనం ఒకరికొకరం తీర్పు తీర్చుకోవద్దు ఎందుకంటె మనం సహోదర, సహోదరీలమైయున్నాం.[17]

"అయితే నీవు నీ సహోదరునికి తీర్పు తీర్చనేల? నీ సహోదరుని నిరాకరింప నేల?" అని పౌలు అడిగాడు (10ఎ వచనం). మొదటి ప్రశ్న "బలహీనుడైన" సహోదరుని గురిపెట్టియుండ వచ్చు (2, 3 వచనాలు చూడు): "అయితే నీవు నీ సహోదరునికి తీర్పు తీర్చనేల?"

రెండవ ప్రశ్న "బలవంతుడైన" సహోదరునిపై సంబోధించియుండవచ్చు (3 వచనం చూడు): "నీ సహోదరుని నిరాకరింపనేల?" ఈ రెండు ప్రశ్నలు కూడ వచనం 4లో అడిగిన సెంటిమెంటును ప్రతి ధ్వనిస్తున్నాయి: "[నీ సహోదరునికి] తీర్పు తీర్చుటకు *నీవెవడవు?*" (నొక్కి చెప్పింది నాది). అయినా, వచనం 10లోని ప్రశ్నకు "సహోదరుడు" అనే పదం ప్రాముఖ్యంగా జత చేయబడింది. (సహోదరుడు అనేది ఈ పత్రిక అంతటిలో ఉపయోగింపబడినట్టే, క్రీస్తునందున్న సహోదర సహోదరీలను సూచించే సాధారణ భావంతో వాడబడింది.) మనమొక కుటుంబమన్నట్టు పౌలు తన పాఠకులకు గుర్తు చేశాడు!

### మనమొకరి నొకరం తీర్పు తీర్చుకోకూడదు

మనం కుటుంబమైన కారణాన, మన మొకరి కొకరం తీర్పు తీర్చుకోకూడదు. కుటుంబానికి వచ్చేసరికి మనమందరం సహనం కలిగియుండ నిష్టపడతాం. ఇటీవల జరిగిన పెద్ద కుటుంబ కూడికను గుర్తు చేసికో.[18] అంకుల్ హోమర్ తల దువ్వుకోకుండను అభ్యంతరకరమైన అలవాట్లతో వచ్చియుండవచ్చు. ఆంటి Mabel హాజరైయుండవచ్చు - ఆ ఆంటి, ప్రజల భావాలు భాదింపబడిన తన మనస్సును విప్పి మాట్లాడుతుంది. దిద్దనశక్యమైన చిన్నాయన పిల్లలు అక్కడన్నారు. వారి కొరకు నీవు ప్రతి రాత్రి ప్రార్థిస్తున్నావు. తమ జీవితాలు మార్చుకుంటారని నీవు నిరీక్షిస్తున్నావు. మీ రౌడీ మేనమాన మీ అవ్వను కొట్టుతుండేవాడు. భోజనం సమయం వచ్చేసరికి, అందరు కలిసి ఏకంగా కూర్చుండి భోజనం చేస్తారు.

ఆలాటి వ్యత్యాసాలను భౌతికమైన కుటుంబం పట్లనే అంగీకరించడానికి యిష్టపడి నప్పుడు, ఆత్మ సంబంధమైన కుటుంబాన్ని అంగీకరించడానికి ఎంతగా యిష్టపడాలి? రోమా 14లోని సమస్య భోజన సమస్య కాదు, అది ప్రేమ సమస్య అని Charles Swindoll అన్నాడు.[19] "అన్నిటికంటె ముఖ్యముగా ఒకనియెడల ఒకడు మిక్కటమైన ప్రేమగలవారై యుండుడి" అని పేతురు రాశాడు (1 పేతురు 4:8).

## మనమందరం తీర్పు తీర్చబడతాం గనుక (14:10బి-13ఎ)

### ఎల్లరు తీర్పు తీర్చబడతారు (10బి, 11 వచనాలు)

మనం ఒకరికొకరం ఎందుకు తీర్పు తీర్చుకొనకూడదో దానికి నాల్గవ కారణం: ప్రభువుచే మనమందరం తీర్పు తీర్చబడతాం గనుక. దేవునిచే మనమందరం తీర్పు తీర్చబడతామన్న వాస్తవం వచనం 4లో గుప్తమైయుంది. "మనమందరము దేవుని[20] న్యాయపీఠము ఎదుట నిలుతుము"[21] (10బి వచనం).

"న్యాయ పీఠము" *bema* నుండి తర్జుమా చేయబడింది. బహిరంగమైనదియు ఎత్తయినదియునైన వేదిక ఎదుట నేరం మోపబడినవాడు నిలుస్తాడు[22] ఖైదీలు న్యాయ పీఠం ఎదుటికి తేబడడం అనేది పౌలు పాఠకులకు సాధారణ దృశ్యమైయుంటుంది.

ప్రాచీన కొరింథు శిథిలాలను నేను సందర్శించినప్పుడు, పునర్ నిర్మాణం జరిగిన (బీమా) *bema*ను నేను చూచాను. దానియెదుట ఖాళీ స్థలం దాని నడుమ ఒక చిన్న స్తంభం ఉన్నాయి. నేరస్థుడు అక్కడ నిలుస్తాడు.

పౌలు దినాల్లో రోమా ట్రిబ్యునల్ ఎదుట మనుష్యులు ఎలా నిలిచారో, ఆలాగే మన నిత్య తీర్పు పొందడానికి నీవు నేను దేవుని న్యాయపీఠం ఎదుట నిలుస్తాం. "చిట్టచివరిగా, తీర్పు స్థలంలో దేవునికి ఎదురుగా ఒకరి ప్రక్కన ఒకరం నిలబడబోతాం" అని MSG అంటుంది.

ఇది నిజమనే దానికి రుజువుగా, పౌలు యెషయా 45:23నుండి కోట్ చేశాడు: " 'నా తోడు, ప్రతి మోకాలును నా యెదుట వంగును, ప్రతి నాలుకయు దేవుని స్తుతించును' అని **ప్రభువు** చెప్పుచున్నాడు"[23] (11 వచనం). యెషయా 45లోని లేఖన భాగమందు, "సృష్టిలోను, విడుదలలోను దేవుని శక్తి యొక్క వాస్తవం విగ్రహముల యొక్క వ్యర్థతకును శక్తిలేని తనానికిని మధ్య తారతమ్యం చూపబడింది."[24] ప్రతి ఒక్కడు యెహోవాను నిజ దేవునిగా అంగీకరించే కాలం వస్తుందని ఈ లేఖన భాగం గుప్తం చేస్తుంది. తీర్పు దినాన ఆయన యెదుట మనం నిలిచేది తటస్థించుతుంది.

మనమందరం ఒకనాడు దేవుని న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షం కావలసి యున్నందున, మనం ఒకరినొకరం తీర్పు తీర్చుకొనడం ఎంత అపాత్రమైయుంటుంది? ఖైదీలు వరుసనే *bema* ఎదుట నిలిచి వేచియుండడాన్ని ఊహించు. తటాలున, వారిలో ఒకడు బయటికి వచ్చి *bema* మీదికి ఎక్కాడనుకుందాం. "నేను యిప్పుడు తీర్పరిని!" అని అతడు కేకవేశాడు. అతడు ఎంతటి అవివేకియైయుంటాడు! సైనికులు వెళ్లి అతని తిరిగి అతని స్థానానికి ఈడ్చుకొని రాగా, యితరులకు తీర్పు తీర్చే స్థాయిలో తాను లేడను విషయం తేటపడుతుంది.

## ప్రతివాడు తన్నుగూర్చి లెక్క చెప్పాలి (12, 13ఎ వచనాలు)

"గనుక," "మనలో ప్రతివాడును తన్నుగురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను" అని పౌలు తెలిపాడు (12 వచనం). నేను నీ గురించి లెక్క చెప్పనక్కర లేదు, నీవు నా గురించి లెక్క చెప్పనవసరం లేదు. "మనలో ప్రతివాడును *తన్ను* గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను."[25]

క్రీస్తు పునరుత్థానానంతరం, తిబెరయ సముద్రపు దరిని ఆయన తన శిష్యులకు ప్రత్యక్షమయ్యారు (యోహాను 21). తన్ను ఎరుగనని చెప్పిన పేతురుతో మాట్లాడ డానికి ఆయన ఆ అవకాశాన్ని వాడుకున్నారు. ఆ సంభాషణ యొక్క అంతమందు, యోహానును గూర్చి పేతురు ప్రభువును యిలా అడిగాడు: "ప్రభువా, … యితని సంగతి ఏమి?" (21 వచనం). "అది నీకేమి? *నీవు నన్ను* వెంబడించుమని" ఆయన ఉత్తరమిచ్చారు (22 వచనం; నొక్కి చెప్పింది నాది). అంటే, "ఇతరులను గూర్చి ఆందోళన పడడం మాని నాతో *నీకున్న* సంబంధాన్ని గూర్చి చింతించు" అన్నట్టు ఆయన అన్నారు. రోమా 14:12ను MSG యిలా అంది: "దేవుని యెదుట నీ స్వంత జీవితాన్ని భద్రం చేసికోవలసినంతగా నీ చేతులు నిండియున్నాయి."

“కాగా” “మనమికమీదట ఒకనికొకడు తీర్పు తీర్చకుందము” అని పౌలన్నాడు (13ఎ వచనం). ఆమేన్, ఆమేన్.

## ముగింపు

అభిప్రాయాల పరిధిలో మనము “ఒకనికొకడు ఎందుకు తీర్పు తీర్చకుండాలో” నాల్గు కారణాలను గుర్తించాం:

- మనమందరం దేవుని మహిమపరచువారం గనుక.
- మనమందరం ప్రభువునకు చెందినవారం గనుక.
- మనమందరం సోదర సోదరీలము గనుక.
- మనమందరం తీర్పు తీర్చబడతాం గనుక.

వీటిలో ఏ ఒక్కటైనా ఒకనినొకడు చేర్చుకొనడానికిని ఒకనియెడల ఒకడు తీర్పు తీర్చే తత్వం చూప మానడానికిని చాలినదైయుంటుంది. ఈ నాలుగు కలిసి మనలను నిరుత్తరులనుగా చేస్తాయి. [26]

---

సూచనలు

[1]3వ వచనంలోని మన చర్చను గమనించు, *krino* అనేది అనుకూలమైన అర్థంతోను రోమా 14లో వాడబడింది. వచనం 5లో “regards” అని రెండుసార్లు, వచనం 13లో “determine” అని వాడబడింది. [2]“అభిప్రాయముల విషయములలో” నేను ఎల్లప్పుడు అర్హతలను చేర్చుటకు ఆగను, అయితే దానిని అనుసరించిన వివరణను గ్రహించాలి. [3]Hugo McCord’s తర్జుమాలో “holds every day in esteem” అని ఉంది. [4]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine’s Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 207. (నొక్కి చెప్పింది నాది.) [5]1 కొరింథీయులకు 16:1, 2లో కొరింథులోని క్రైస్తవులు వారంలోని ప్రతి మొదటి దినాన ఆరాధించడానికి కూడి వస్తారని పౌలు గుప్తం చేశాడు. (వారు అలా చేసినప్పుడు, ప్రత్యేకమైన కానుకలు తియ్యుడని పౌలు వారికి తెలిపాడు.) [6]ఆదివారం గాక వేరే దినాన ప్రభురాత్రి భోజనం చేయవచ్చుననడానికి కొందరు రోమా 14:5ను వాడారు. గాని ఆలాటి దానికి లేఖనాధారమేమియు లేదు. [7]Vine, 43. [8]ప్రపంచములోని కొన్ని భాగాలలో పోలీస్స్ మరియు సైనిక సిబ్బందులలో ఎక్కువ అవినీతి ఉన్నందున కొంతమంది క్రైస్తవులు వారి విశ్వాసాన్ని వదులుకొనుటకు ఇష్టములేనివారు వారితో కలవలేకయున్నారు. నీ ప్రాంతానికి అనుకూలమైన రూపంలో దీనిని ఉపయోగించు. [9]1 కొరింథీయులకు 13:7లో “అన్నిటిని నమ్మును” అనే వాక్య భాగములోని గూఢార్థమైయుందని కొందరనుకుంటారు. [10]కొన్ని గ్రీకు ప్రతులు ఆచరించని వాటిని ప్రస్తావించాయి. “దినమును లక్ష్యపెట్టనివాడు ప్రభువు కోసరమే లక్ష్యపెట్టుట లేదు” అని KJV కలుపుతోంది (NKJVని కూడా చూడు).

[11]“తిననివాడు” అంటే ఉపవాసముండువాడని (ఆహారం మానివేయడం), కొందరు అభిప్రాయపడ్డారు కాని సందర్భం మాంసం తినకుండుటను సూచిస్తుంది. [12]తిను అలవాట్లకు తగినట్లుగా ఈ వాక్యమును ఉపయోగించు. శాకాహారమునకు మాంసాహారమునకు గల వ్యత్యాసమును తెలుపుము. [13]అనేక ఉపదేశకులతో, ప్రసంగికులతో కలిసి నేను ఈ వచనమును యిలా ఉపయోగించాను. రోమా 14:7ను JBలో యిలా ఉంది, “... యితరులపై దాని ప్రభావం ఉంది.” [14]Leon Morris, *The Epistle to the Romans* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 481. [15]7 వచనం ముగింపులో KJV ఉపయోగించిన గ్రీకు వాక్యభాగములో పుల్‌స్టాప్

ఉంది. కొన్ని ఆధునిక తర్జుమాలలో 7, 8 వచనాలను కలుపుతూ సెమికోల్న్ ఉపయోగించారు. [16]KJVలో "to" బదులుగా "for"ను ఉపయోగించింది. ఈ పదాలు తర్జుమా దారులకే ఇవ్వబడ్డాయి. సంధర్భమును బట్టి "for" సరిపోతుంది. [17]13, 15 వచనాలలో పౌలు ఈ తలంపును వివరించాడు. [18]ఈ వాక్య భాగంలో కొంత హాస్యమును చేర్చాను. శ్రోతల అనుభవమునకు తగినట్టు ఉపయోగించు. [19]Charles R. Swindoll, *The Grace Awakening* (Anaheim, Calif.: Insight for Living, 1990), 158. (నొక్కి చెప్పింది నాది.) [20]రోమా 14:10లో "దేవునికి" బదులు "క్రీస్తు" అని KJV అంది. "దేవుని న్యాయపీఠము," "క్రీస్తు న్యాయపీఠము" అనేదానికి వ్యత్యాసంలేదు. "దేవుని న్యాయపీఠం మీద *క్రీస్తు* కూర్చుంటారు" (2 కొరింథీయులకు 5:10; నొక్కి చెప్పింది నాది). "దేవుడు *క్రీస్తు ద్వారా* మానవ రహస్యాలను విమర్శిస్తారని" పౌలు రోమా 2:16లో అన్నాడు.

[21]4వ వచనంలో "నిలుచు" అనగా "పడిపోని" (అంటే, దేవునిచే అంగీకరించుట) అని అర్థం. ఇక్కడ అదే అర్థం ఉండవచ్చు. సందర్భమును బట్టి 10వ వచనం ప్రకారం న్యాయతీర్పునిచ్చు న్యాయాధిపతి యెదుట నిలుచుట. [22]Vine, 337-38. [23]ఈ కోటేషన్ ప్రారంభపు పలుకులు యెషయా 49:18నుండి వచ్చియుండవచ్చు. [24]Larry Deason, *"The Righteousness of God": An In-depth Study of Romans,* rev. (Clifton Park, N.Y.: Life Communications, 1989), 308. [25]12వ వచనంలో మరికొన్ని అంతర్భావాలు ఉన్నాయి: (1) యితరులకు కాక, దేవునికి మాత్రమే లెక్క చెప్పుట; (2) మనం తీర్పుతీర్చువారమైతే దానికి లెక్క చెప్పవలెను (మత్తయి 7:1, 2 చూడు). [26]రోమా 14లో యింకా ఎక్కువ కారణాలు మనం కనుగొంటాం.